కథ

# చోటేది

అడబాల అప్పారావు

ఉదయం తొమ్మిది కావస్తోంది.

'మావయ్య గారూ! నేను ఆఫీసుకి వెళుతున్నాను. కాసేపైన తరువాత పాలు తోడు వెయ్యండి. అన్నట్టు ఫ్లాస్కులో కాఫీ వుంది, పోసుకుని తాగండి' ఆఫీసుకి హడావుడిగా బయలుదేరుతూ అంది కోడలు.

'నాలుగింటికి టింకూ, చింటూ రాగానే హార్లిక్స్ తాగి ట్యూషన్‌కి వెళ్లమని చెప్పండి' వెళుతూ వెళుతూ మళ్లీ ఆగి తనే అంది.

'ఆ! అలాగే నమ్మా!' అన్నాను.

మా అబ్బాయి, కోడలూ ఇద్దరూ ఉద్యోగస్థుల వడం వల్ల పిల్లలు స్కూలుకెళ్లి పోయాక ఇంట్లో ఎవరూ ఉండరు. బిక్కుబిక్కు మంటూ నేనొక్కడినే ఉండాలి. మేము నివసించే ఇంట్లో నాలుగు పోర్షన్లున్నాయి. అందరూ ఉద్యోగస్తులే. అయితే ఒక్క రాఘవ రావు గారి భార్య తప్ప ఆడవాళ్లు కూడా ఉద్యోగాలకెళ్లిపోతారు. వర్కింగ్ డేస్‌లో ఉదయం పూట ఇంటి ఆవరణలో హడావుడే హడావుడి. పొద్దున ఐదున్నరకు మొదలవుతుంది దిన చర్య. కుళాయి నీళ్లు రావడంతో కళ్లు మంటలొస్తున్నా పాపం అలాగే నీళ్లు పట్టుకుంటూరు కొడుకూ కోడలూనూ! ఒక్క నీళ్లనే ఏముంది? అందరిదీ అదే పరిస్థితి.

కోడలు వంటా వార్పూ ముగించుకుని, పిల్లల్ని స్కూలుకి తయారు చెయ్యడం, ఆ తరువాత మా వాడు వెళ్లి వాళ్లని స్కూల్లో దించి రావడం, ఆ తరువాత మావాడూ ఆఫీసుకి రెడీ అవ్వడం, ఏదో టిఫిన్ బాక్సులో ఇంత పడేసుకుని ఇద్దరూ ఆఫీసుకు పరుగెత్తడం – ఇదీ వరస.

ఆ పరిగెత్తడాలూ, ఆ టెన్షన్లూ, ఆ కంగారుగా భోంచేయడాలూ. నానా గందరగోళమూ కలిపి నాకు పిచ్చెక్కినట్టనిపిస్తోంది.

ఎక్కడో మారుమూల పల్లెలో హెడ్మాస్టర్‌గా పని చేసి రిటైరైన నాకు ఈ మహా నగరంలో అడుగు పెట్టాక ఇక్కడి వాతా వరణమంతా చిత్రంగా తోస్తోంది. నా భార్య మరణించి మూడు నెలలైంది.

'నాన్నా! అమ్మ ఎలాగూ లేదు. నువ్వొక్కడివి ఈ పల్లెటూర్లో ఎలా వుంటావు. మాతో పాటే వచ్చెయ్' అంటే,

'ఆ మహా నగరంలో నాకేం తోస్తుందిరా!' అన్నాను.

'ఏ ఛాదస్తం! మాతో బాటే వుంటే మాకు కాస్త పెద్ద దిక్కుగా వుంటావు' అని చెప్పి నన్ను తీసుకొచ్చాడు మా వాడు.

కొడుకూ కోడలూ నాకే లోటూ రానివ్వరు. ఆర్థిక ఇబ్బందులేవీ లేవు.

వచ్చిన లోటల్లా ఒక్కటే! పొద్దుటినుంచీ సాయంత్రం దాకా నాతో సరిగ్గా మాట్లాడటానికి ఒకళ్లకీ తీరికుండటం లేదు. రిటైరైన ప్రతి వారికి



వారి విజయ వరంవరను ఒక్కసారి సింహావలోకనం చేసుకోవాలనుంటుంది! అసలే టీచరునైన నాకు ఎవరితో నైనా కాసేవు మాట్లాడితే గాని రోజు గడవదు.

జీవితంలో ఎంతో అనుభవమున్న నాకు నా అనుభవాలన్నీ ఎదుటి వాళ్లతో పంచుకోవాలనిపిస్తుంది. నేను చిన్నప్పుడుడు ఎలా కష్టపడి చదువుకున్నదీ, ఎలా పైకొచ్చిందీ – సర్వీసులో వుండగా హెడ్మాస్టర్‌గా ఎన్ని విజయాలు సాధించిందీ, సమస్య లొచ్చినవ్వుడు ఎలా ఎదుర్కొన్నదీ – ఇత్యాది సంఝుటల్ని గూర్చిన అనుభవాలు ఎదుటి వారితో పంచుకోవాలనీ, నా జీవితం నా తరువాతి తరానికి మార్గదర్శకం కావాలనీ నాకనిపిస్తోంది. ఏదీ! ఒక్క విషయమైనా మనసు విప్పి మాట్లాడుదామంటే అసలు మనషులింట్లో దొరికితే గదా! కనీసం ఇంట్లో కాచిన కాఫీ రుచి గురించి చర్చించుకుందామన్నా కూడా తీరిక లేదు మా వాళ్లకి.

నా మనవళ్లు టింకూ నాలుగో తరగతి, చింటూ మూడో తరగతి చదువుతువ్నారు. నాలుగ్గంటలకి స్కూలు నుంచి రాగానే మళ్లీ ట్యూషన్‌కి వెళ్లిపోతారు.

ఆరు గంటలకి మోయలేనన్ని పుస్తకాలు నడుంకి తగిలించుకొని ట్యూషన్ నుంచి ఇంటి కొచ్చి, స్నానం చేసి అన్నంతిని మళ్లీ హోం వర్క్ చేయడంలో మునిగి పోతారు. సర్లే వాళ్లు హోం వర్క్ చేసుకుంటుంటే కొడుకూ కోడలితో మాట్లాడదామా అంటే నిజానికి హోం వర్క్ చేసేది కొడుకూ, కోడల్కూను. అదేం హోం వర్కో ఏమిటో! అది పిల్లలకో వారి తల్లిదండ్రులకో అర్థం కాదు! హోం వర్క్ అంటే ఇంటి దగ్గర చేసే పనా! లేక ఇంట్లో వాళ్లు చేసే పనా? అన్నదే నా ప్రశ్న.

పోనీ పక్కింటి వాళ్లతోనైనా కాసేవు మాట్లాడదామా అంటే వాళ్ల పరిస్థితీ యింతే. పిల్లల హోం వర్కులు. హోం వర్కులు లేని తల్లిదండ్రులు కొంత మంది లేక పోలేదు లెండి! వాళ్లు టీవీ ఛానళ్లు తిప్పతూ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మరిచిపోతారు.

ఎప్పడైనా నా పిల్లలకు కాస్త టైం దొరికినవ్వుడు ఆడుకుంటారేమో అంటే వాళ్లు కూడా టి.వి.లో గేమ్స్ చూడడం! పజిల్స్‌కి సమాధానాలు రాయడమూ చేస్తున్నారు. చిన్న కుర్రాడి వయసులో నేనెన్ని ఆటలు ఆడుకున్నానో నాకు ఇంకా గుర్తుంది.

ఓ రోజు ఉదయం పేపర్లో ' వచ్చే నెల ఒకటో తేదీ నుంచి కరెంట్ రోజుకి నాలుగు గంటలు కట్' అనే వార్త నే చదువుతుంటే మా యింటి ఆవరణలోని వాళ్లందరూ దాని మీద పెద్ద డిష్కషన్ చేశారు. 'కరెంట్ లేకుండా బతకం ఎలా?' అన్నది వాళ్ల చర్చ సారాంశం.

ఒకటో తేదీ వొచ్చింది. పగలు రెండు గంటలు రాత్రి రెండు గంటలు పవర్ కట్. రాత్రి ఏడు నుంచి తొమ్మిది వరకు పవర్ కట్. లోపల ఉక్క బోస్తుంటే అందరం బయటకొచ్చి కూర్చున్నాం! ఇంటి ముందు ఆవరణలో నేమా మా అబ్బయీ కుర్చీలు వేసుకున్నాం. కాసేపటికి మా పక్క పోర్షన్‌లో వాళ్లు కూడా మా దగ్గరకు కుర్చీలు తెచ్చుకుని వేసుకున్నారు.

మా పక్క పోర్షన్‌లో వురుషోత్తమం గారు, రాఘవ రావు, ఆంజనేయులు ఉంటున్నారు. కరెంట్ లేక పోవడంతో పిల్లలు తమ చదువుల నుంచి తాత్కాలికంగా వైదొలిగారు. కొంచెం




**రూ. 2,50,000/- విలువైన బహుమతులు గెలుపొందండి**

| | | |
|---|---|---|
| 10 | | |
| | 11 | |
| | | 12 |

ప్రత్యేక బహుమతి:
హీరోహోండా మోటార్ సైకిల్ లేదా చేతక్ స్కూటర్ లేదా కలర్ టి.వి., కన్సొలేషన్ బహుమతులు:
పరస్పర లాభ పథకం క్రింద కెమెరా, టూ - ఇన్ - వన్, ట్రాన్సిస్టర్, శారీస్, చేతి గడియారాలు

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

ఉదాహరణలో చూపినట్లుగా ఇన్‌లాండ్/ఎన్వలప్‌పై 9 చదరాలు తయారు చేయండి. 7 నుంచి 15 వరకు గల అంకెలను ఉపయోగించి అడ్డంగా, నిలువుగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 33 వచ్చేలా చూడాలి.
ఒక అంకె ఒకేసారి ఉపయోగించాలి. 10 రోజుల్లోగా మీ ఎంట్రీలు ఆర్డినరీ మెయిల్‌ద్వారా పంపించండి. మొదట స్వీకరించిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డ్ చెయిన్ బహుకరించబడును.

**SIGMA SALES INDIA (AJSW)**
**DHALLUPURA, DELHI- 110 096**

సేవు ఉపశమనం! చీకటి ఆవరించగా వాళ్లకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వచ్చినట్లయింది. కేరింతలు కొడుతూ ఇంటి ఆవరణలో అటూ యిటూ గెంతు తున్నారు. మా టింకూ, చింటూ లిద్దరూ వచ్చి నా మెడ చుట్టూ చేతులు వేసి 'తాతయ్యా! కథ చెప్పవూ' అన్నారు. అప్పుడెప్పుడో వాళ్లు ఒకటో క్లాసులో ఉండగా నేనొక సారి కథ చెప్పడం వాళ్లకింకా గుర్తుంది. వాళ్లు నా చుట్టూ మూగి నాతో గారాబంగా మాట్లాడడం మొదలెట్టగానే ఒక్క క్షణం నా మనసు మూగ బోయింది. ఆనందంతో ఉక్కిరి బిక్కిరయ్యాను. కళ్లు చెమ్మగిల్లాయి. చింటూని ఒళ్లో కూర్చోబెట్టుకొని 'చెబుతాను! చెబుతాను!' అన్నాను. అప్పుడు అంతకు ముందు జరిగి సంఘటన నాకు గుర్తొచ్చింది. నే నొచ్చిన కొత్తలో మా మనవలిద్దరూ 'అమ్మా మేం తాతయ్య దగ్గర ఆడుకుంటాం! మాకు తాతయ్య కథలు చెబుతాడు' అంటూ గారాల పోతూ నా దగ్గరికి చేరబోతుంటే

'అవన్నీ తరువాత ముందు టైం వేస్టు చెయ్యకుండా అయిపోయిన లెసన్స్ అన్నీ రివిజన్ చేసుకోండి!' అంది కోడలు.

ఈ సంఘటన గుర్తొచ్చి నప్పుడల్లా పిల్లలకూ నాకూ మధ్య ఆధునిక పోటీ ప్రపంచం ఎంత అగాథం సృష్టించింది! అనిపిస్తుంటుంది.

అంతలో నా పక్కనే కూర్చున్న పురుషోత్తమం గారు మా టింకూ ముద్దు ముద్దు మాటలకు మురిసి పోతూ 'ఏమేవ్! ఇంట్లో ఉన్న చాక్లెట్లన్నీ ఇలా పట్రా' అంటూ భార్య పార్వతికి ఆర్డరు వేశారు. ఆవిడ చాక్లెట్లు తీసుకు రాగానే మా మనవళ్లకి, వాళ్ల అబ్బాయిలకూ పంచారు. అందరూ తింటూ కొవ్వొత్తి వెలుగులో వైకుంఠపాళి ఆడుకోవడానికి వెళ్లారు.

పురుషోత్తమం గారు, రాఘవ రావు గారు ఎన్నో విషయాల మీద చర్చ కొనసాగించారు. సంకీర్ణ ప్రభుత్వాల మనుగడ గురించి కాసేపు, చర్చించాక అటునుంచి అటే అణు పరీక్షల మీదకి దూసుకు వెళ్లి పోయారు. అణు పరీక్షలు అవసరమని పురుషోత్తమం గారూ, అవసరం లేదని రాఘవ రావు గారూను. మా వాడు మంచి శ్రోత. ఇంతలో ఆంజనేయులు గారొచ్చారు. ఆయన మునిసిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టరుగా పని చేస్తున్నాడు. ఏం మాట్లాడినా చెత్తా, చెదారం, పారి శుధ్యం అనే అంశాల దగ్గరకు మనల్ని ఈజీగా తీసికెళ్లిపోతాడు. ఆయన ముందు ఏం మాట్లాడితే ఏ చెత్త గురించి లేవనెత్తుతాడో నని భయం!

'ఏంటి బాబాయి గారూ! ఆరోగ్యం ఎలా వుంది! మొన్నా మధ్య మీకు నడుం నెప్పి వచ్చిందని మా లక్ష్మి చెప్పింది' అన్నాడు ఆంజనేయులు నాతో– కుర్చీలో కూలబడుతూ.

'ఇప్పుడు బాగానే ఉంది లెండి' అన్నాను.



## దర్శకత్వం చెస్తానంటున్న రాజశేఖర్

*యాంగ్రీ హీరో నుంచి రొమాంటిక్ హీరోగా మారి ప్రస్తుతం అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకోగల సత్తా వుందని నిరూపించుకున్న హీరో రాజశేఖర్‌కి దర్శకత్వం కూడా చేయాలనే కోరిక వుందట. అయితే నటన, దర్శకత్వం రెండూ ఒకేసారి చేయకుండా నటన విషయంలో సంతృప్తి చెందిన మరుక్షణం దర్శకుడుగా మారతాడట. అయితే ఆరోజు ఎంతో దూరంలో లేదంటున్నాడు*

ఇంతలో పార్వతి అందరికీ చల్లగా రస్నాలు కలుపుకొచ్చి గ్లాసులందించిది.

'రస్నాలు కలుపుకొచ్చిన శ్రీమతి గారికి ఏదైనా వరం కోరుకుంటే అనుగ్రహిస్తాం' అన్నాడు పురుషోత్తమం– వేళాకోళంగా.

'అబ్బో! మీ రిచ్చిన వరాలు ఎక్కువైపోయి ఇలా తయారయ్యాను' అంది పార్వతి చిరుకోపంగా.

'ఏంటి లావుగానా!?' పురుషోత్తం కవ్వింపుగా అడిగాడు.

అందరూ నవ్వుకున్నారు.

'చూడు చెల్లాయ్! నీకేం తక్కువ చేసినా ఈ అన్నయ్యతో చెప్పడం మాత్రం మరిచిపోకు' అన్నాడు ఆంజనేయులు– అభయమిస్తున్నట్టు ఫోజు పెట్టి.

'అది కాదు అన్నయ్య గారూ! మొన్న నెలలో మా పెళ్లి రోజు వచ్చిందా! ఇప్పటికి పెళ్లయి పదేళ్లయింది. ఎప్పుడూ కూడా పెళ్లి రోజుకి ఒక్క చీర కూడా కొనలేదు.' కంప్లయింట్ చేస్తున్నట్టుగా అంది పార్వతి.

'ఒరే పురుషోత్తం! ఇది చాలా అన్యాయం! నా లాంటి ఉత్తముడు అందునా భార్యను ఏ కష్టం లేకుండా చూసుకునే నాలాంటి వాడు దీన్ని సహించడు గాక సహించడు!' అన్నాడు నాటకీయ ధోరణిలో.

'ఏదో వాడిది తప్పయి పోయిందిరా! ఇవాల్టికి వాణ్ణి వదిలెయ్‌రా పాపం! బతిమాలు తున్నట్లుగా అన్నాడు మావాడు.

'ఏంటి వదిలేసేది! ఈయన చేస్తున్న నిర్వాకం ఏనిటటా! పెళ్లయి నప్పట్నుంచి చెబుతున్నాను నాకో నెక్లెస్ చేయించి ఇస్తానని! ఏదీ ఇప్పటికి చేయించారా! ఈయన చేసిందేం లేదు గానీ మళ్లీ మా పురుషోత్తం అన్నయ్య గార్ని అంటున్నారా ఈయన!' ఆంజనేయులునుద్దేశించి అంది అతని భార్య లక్ష్మి.

'ఒరే పురుషోత్తం! మనిద్దరం తప్పు చేసిన వాళ్లమేరా! ఇక నుంచి మన తప్పులు మనం సరిదిద్దుకుందాం! వాళ్ల కిచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకుందాం! ఏదీ ప్రామిస్ చెయ్!' అంటూ చెయ్యి ముందుకు సాచాడు ఆంజనేయులు ప్రతిజ్ఞ చేస్తున్న వాడిలా ఓవర్ యాక్షన్ చేస్తూ...

'ప్రామిస్‌రా!' చేతిలో చెయ్యి వేశాడు పురుషోత్తం.

'ఏంటి నిలబెట్టుకునేది మీరు! వదినా వీళ్ల మాటలు నమ్మకు. ఇద్దరూ తోడు దొంగలు' అంది పార్వతి లక్ష్మితో.

అందరం పగలబడి నవ్వుకున్నాం.

నేను ఇక్కడ అడుగు పెట్టింతర్వాత ఇదే మొదటి సారి మా యింటి ఆవణలో వాళ్లందరూ కలిసి హాయిగా నవ్వుతూ ఒక చోట కూర్చొని మాట్లాడుకోవడం.

అప్పటి వరకూ మమ్మల్ని నాన్ స్టాప్‌గా నాటకీయ పక్కీలో మాట్లాడుతూ ఎంటర్ టెయిన్ చేసిన ఆంజనేయులు, పురుషోత్తంలు అప్పుడే కరెంట్ రావడంతో షాక్ తగిలినట్లయ్యారు. వెంటనే కుర్చీల్లోంచి లేచి వెళ్లి పిల్లల్ని తొందరగా భోజనాలు చేసి చదువుకోమని తొందర పెట్టసాగారు.

అప్పటి వరకు అన్ని బరువు బాధ్యతల్ని విస్మరించి, మైమరిచి, పరవశించి ఆడుకుంటున్న చిన్నారులు రేపటి హోం వర్క్ గుర్తుకు రాగా నీరసంగా ఇంట్లోకి నడిచారు. ఎవరి పనుల్లో వాళ్లు మళ్లీ నిమగ్న మయ్యారు యంత్రాల్లా. నేను మాత్రం అలానే ఆ కుర్చీలో కూర్చుండి పోయాను. కాసేపు మరచి పోతున్న మానవత్వానికి దగ్గరగా వెళ్లొచ్చిన నా మనసు ఏదో తెలియని తృప్తితో నిండి పోయింది.

'అబ్బ! ఇప్పటి దాకా కరెంటు పోయి లైటు లేక చీకట్లో చచ్చామనుకోండి!' అంది కోడలు మావాడితో.

'కరెంటు వచ్చిన తరువాత అసలు చీకట్లో బతుకుతున్నామని తెలియదు పాపం పిచ్చి కోడలకి!'మనసులోనే అనుకొంటూ ఇంట్లోకి నడిచాను రేపటి పవర్ కట్ టైమ్ కోసం ఎదురు చూస్తూ.